# పార్టీలకతీతంగా అభివృద్ధి చేశా..


బాల్కొండలో వేములకు గొర్రెపిల్లను బహూకరించిన యాదవులు

- మరోసారి ఆశీర్వదించండి..
- కుల భవనాల ప్రొసీడింగ్‌లు వట్టి కాగితాలు కాదు.. గట్టి కాగితాలు
- వాటికి బిల్లులు రాకపోతే నేనే జిమ్మేదారి
- బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- వేల్పూర్, బాల్కొండ మండలాల్లో ఎన్నికల ప్రచారం

వేల్పూర్/బాల్కొండ, నవంబర్ 24: నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేశానని, తనను మరోసారి ఆశీర్వదించాలని బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వేల్పూర్ మండలంలోని అమీనాపూర్, లక్కోర, బాల్కొండ పట్టణంతో పాటు శ్రీరాంపూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో మాట్లాడారు. కాళేశ్వరం నీటిని పోచంపాడ్‌లో నింపడంతో గుత్ప నవాబు ఎత్తిపోతలకు నీటి కొరత లేకుండా చేశానన్నారు. ఈ ఎత్తిపోతలకు నీటి కొరత లేకుండా పోవడంతో లక్కోర, అమీనాపూర్ గ్రామాల్లో చెరువులకు సైతం నీటి ఢోకా లేకుండా పోయిందన్నారు. ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా ఏప్రిల్‌లో కూడా చెరువులను నింపినట్లు తెలిపారు. కుల సంఘ భవనాలకు సీఎం ప్రత్యేక నిధులు తెచ్చినట్లు చెప్పారు. ఈ ప్రొసీడింగ్‌లు వట్టి కాగితాలని, కొందరు దిగజారి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అవి వట్టి కాగితాలు కాదని, గట్టి కాగితాలని పేర్కొన్నారు. కుల సంఘ భవనాలు, గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టుకోవచ్చని సూచించారు. బిల్లులు తప్పకుండా వస్తాయని అందుకు తనదే జిమ్మేదార్ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సగానికి పైగా పైరవీకారుల పాలయ్యాయని గుర్తు చేశారు. కరోనా కష్టకాలంలో కూడా పింఛన్లు, రైతుబంధు ఆపకుండా ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని తెలిపారు. బాల్కొండ అప్పుడెట్లుండేది.. తాను, కేసిఆర్ వచ్చాక ఇప్పుడెట్ల మారింది.. ఈ అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మూడు డిగ్రీ కాలేజీలు, రెండు ఫైర్ స్టేషన్లు రాష్ట్రంలో బాల్కొండ నియోజక వర్గంలో మాత్రమే ఉన్నాయని తెలిపారు. కండ్ల ముందున్న అభివృద్ధి ఎవరి వల్ల జరిగింది..ఎవరికి ఓటు వస్తే న్యాయంగా ఉంటుందని అనే విషయాలు మనసు పెట్టి ఆలోచించాలని వేముల కోరారు.

**మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట**

బాల్కొండ, నవంబర్ 24 : కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన బాల్కొండ మండల కేంద్రంలోని మదీనా కాలనీలో మైనార్టీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించడానికి గురుకుల పాఠశాలు, కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చే ప్రభుత్వంలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో అండగా ఉండాలని మైనార్టీలను ఆయన కోరారు.


బాల్కొండలో ముస్లింలతో మాట్లాడుతున్న వేముల

## వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు


బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, నవంబర్ 24: బాల్కొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వేముల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోర్తాడ్ మండలం వడ్యాట్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగం ఆధ్వర్యంలో గోసంగి పెద్ద సంఘం, చిట్టాపూర్‌కు చెందిన క్రేజీబాయ్స్ యూత్, వేల్పూర్ మండలం వెంకటాపూర్‌కు చెందిన అంబేద్కర్ యువజన సంఘం, ఎల్కటూర్‌కు చెందిన ఆటో యూనియన్ , కమ్మర్‌పల్లికి చెందిన యాదవ సంఘ సభ్యులు, దూద్‌గాంకు చెందిన కాంగ్రెస్ నాయకులు మున్నా, యూసుఫ్, అజీమ్, ఇఫ్తేకార్, లక్ష్మణ్, రాజేందర్, పోచంపాడ్‌కు చెందిన యువకులు (కాంగ్రెస్, బీజేపీ) , భీమ్‌గల్‌కు చెందిన ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వేల్పూర్‌లోని వేముల నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు వేముల ప్రచారం

వేల్పూర్, నవంబర్ 24 : భీమ్‌గల్, వేల్పూర్ మండలాల్లో వేముల శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు భీమ్‌గల్ మండలం దేవక్కపేట్, 10.30 గంటలకు తాళ్లపల్లి, గంగరాయి, 11 గంటలకు రహత్‌నగర్, 12.30 గంటలకు కొత్త తండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. సాయంత్రం 4.30 గంటలకు వేల్పూర్ మండలం మోతె, 6 గంటలకు వేల్పూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.


**FORMAT C-1**
**(For candidate to publish in Newspapers,TV)**

**Declaration about Criminal Cases**

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & address of Candidate : **PRASHANTH REDDY VEMULA RESIDENT OF H.NO.5-11, VELPUR VILLAGE AND MANDAL, NIZAMABAD. TELANGANA**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023**

Name of Constituency : **019- BALKONDA**

I **PRASHANTH REDDY VEMULA** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **Hon'ble Spl. Judicial Magistrate of II Class Court, Armoor, Nizamabad District.** | **FIR No. 161/2018 TS Police Station Morthad, Nizamabad District Dt:23/11/2018** | **- Pending -** | **Sec.188 IPC Disobedience to order duly promulgated by public servant** |

(B) Details about cases of conviction for criminal offences

| Name of court & date(s) of Orders (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|
| - Nill - | - Nill - | - Nill - |


# వేములకు అండగా నిలవండి

**బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం**



భీమ్‌గల్ లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత

భీమ్‌గల్, నవంబర్ 24 : అన్ని రంగాల్లో కుల మతాలకతీతంగా అభివృద్ధి చేసిన బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలువాలని భీమ్‌గల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత కోరారు. శుక్రవారం ఆమె పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రశాంత్‌రెడ్డి పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోతే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రజలు మంచి, చెడు ఏదో ఆలోచన చేసి ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు శోభాదేవి, 11వ వార్డు కౌన్సిలర్ షమీమ్ బేగం, ఇక్రమ్, నిచ్చమొల్ల శేఖర్ పాల్గొన్నారు.

**మోర్తాడ్‌లో..**

మోర్తాడ్, నవంబర్ 24: మోర్తాడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో వేముల ప్రశాంత్‌రెడ్డి తరపున ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు టీంలుగా విడిపోయి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇప్పటి వరకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. బీఆర్ఎస్ వస్తే అమలుచేస్తే పథకాలను వివరించి, మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి వేములను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీటీసీ అశోక్, దొన్కల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్గట్ల మండలంలో..**

ఏర్గట్ల, నవంబర్ 24 : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వేములకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గంలో చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేసిన వేములను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


ఏర్గట్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మోర్తాడ్ మండలం దొన్కల్‌లో..

## 'కార్తీక' పూజలు

మండలంలోని గోదావరి నది తీరా న శుక్రవారం భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. గంగ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు దీపాలను వెలిగించి కార్తీక పౌర్ణమిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం, రామాలయంలో భక్తులు పూజలు చేశారు. బంధుమిత్రులతో కలిసి భోజనాలు చేశారు. -మెండోరా, నవంబర్ 24

